# హదీసు 4 — పుట్టుక, మరణం, ఉపాధి

عَنْ أَبِي عَبْدِ الرَّحْمَنِ عَبْدِ اللَّهِ بْنِ مَسْعُودٍ (رضي الله عنه) قَالَ: حَدَّثَنَا رَسُولُ اللَّهِ (صلى الله عليه وسلم) - وَهُوَ الصَّادِقُ الْمَصْدُوقُ-: "إِنَّ أَحَدَكُمْ يُجْمَعُ خَلْقُهُ فِي بَطْنِ أُمِّهِ أَرْبَعِينَ يَوْمًا نُطْفَةً، ثُمَّ يَكُونُ فِي ذَلِكَ عَلَقَةً مِثْلَ ذَلِكَ، ثُمَّ يَكُونُ فِي ذَلِكَ مُضْغَةً مِثْلَ ذَلِكَ، ثُمَّ يُرْسَلُ إلَيْهِ الْمَلَكُ فَيَنْفُخُ فِيهِ الرُّوحَ، وَيُؤْمَرُ بِأَرْبَعِ كَلِمَاتٍ: بِكَتْبِ رِزْقِهِ، وَأَجَلِهِ، وَعَمَلِهِ، وَشَقِيٌّ أَو سَعِيدٌ؛ فَوَ الَّذِي لَا إلَهَ غَيْرُهُ إنَّ أَحَدَكُمْ لَيَعْمَلُ بِعَمَلِ أَهْلِ الْجَنَّةِ حَتَّى مَا يَكُونُ بَيْنَهُ وَبَيْنَهَا إلَّا ذِرَاعٌ فَيَسْبِقُ عَلَيْهِ الْكِتَابُ فَيَعْمَلُ بِعَمَلِ أَهْلِ النَّارِ فَيَدْخُلُهَا. وَإِنَّ أَحَدَكُمْ لَيَعْمَلُ بِعَمَلِ أَهْلِ النَّارِ حَتَّى مَا يَكُونُ بَيْنَهُ وَبَيْنَهَا إلَّا ذِرَاعٌ فَيَسْبِقُ عَلَيْهِ الْكِتَابُ فَيَعْمَلُ بِعَمَلِ أَهْلِ الْجَنَّةِ فَيَدْخُلُهَا".

رَوَاهُ الْبُخَارِيُّ [رقم:٦٥٩٤]، وَمُسْلِمٌ [رقم:٢٦٤٣].

## పదాల విశ్లేషణ

**اَلصَّادِقُ** అస్సాదిఖు:
సత్యము చెప్పేవాదు: ఏదైతే తెలియజేస్తున్నాడో అందులో

**اَلْمَصْدُوْقُ** అల్ మస్దూఖ్ :
అతనికి ఇతరులు కూడ సత్యవంతుడు అని చెబుతున్నారు.

**أَحَدٌ - وَاحِدٌ** 'అహద్' వాహిద్ :
అనే అర్థముతో : ఒకతను.

**يَجْمَعُ** 'యజ్మవు' :
(క్రియ) : కూడబెట్టుతున్నాడు, సమీకరించుతున్నాడు, తోడైయుంటున్నాడు.

**بَطَنٌ** 'బతనున్' :
(ఏక) : (బహు) 'బుతూనున్' بُطُوْنٌ
కడుపు, పొట్ట, గర్భం.

**نُطفَةٌ** 'నుత్ఫతున్':
(ఏక) : (బహు) 'నుతఫున్' نُطَفٌ
వీర్యం.

**عَلَقَةٌ** 'అలఖతున్' :
(ఏక) : (బహు) 'అలఖున్' عَلَقٌ
గడ్డకట్టిన రక్తపు ముక్క.

**مُضْغَةٌ** 'ముజ్ఘతున్' :
(ఏక) : (బహు) 'ముజఘున్' مُضَغٌ
అతి చిన్న మాంసపు ముద్ద.

**اَلذِّرَاعُ** 'అజ్జిరావు' :
(ఏక) : (బహు) 'అజ్రువున్' : أَذْرُعٌ
మోచెయ్యి నుండి వ్రేళ్ళ చివరి అంచుల వరకు.

**الْكِتَابُ** 'అల్ కితాబ్ ' :
అల్లాహ్ వద్ద లిఖించియున్న గ్రంథం.

## అనువాదం

హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్ఊద్ (رضي الله عنه) కథనం: దైవ ప్రవక్త(صلى الله عليه وسلم)- సత్యమూర్తి అని పిలిపించుకున్నవారాయన- ప్రభోదించారు: " మీలో ప్రతి ఒక్కరూ తన మాతృగర్భంలో (మొదట) నలభై రోజుల వరకు వీర్యపు బిందువు రూపంలో ఉంటారు. ఆ తరువాత అంతే కాలం (మరో నలభై రోజుల) పాటు పేరుకు పోయిన రక్తపు ముద్ద ఆకారములో ఉంటారు. ఆ తరువాత అంతే కాలం (మరో నలభై రోజుల) పాటు మాంసపు ముద్దలా ఉంటాడు. ఆ తరువాత అతని వద్దకు ఒక దైవదూతను పంపటం జరుగుతుంది. అతను ఆ పిండంలో "రూహ్"(ఆత్మ)ను ఉదుతాడు. మరియు అతనికి సంబంధించి నాలుగు విషయాలు వెల్లడించబడతాయి. అతని ఉపాధి, ఆచరణ, మరణం, అతను దురదృష్టవంతుడా లేక అదృష్టవంతుడా..? అనే విషయాలను వ్రాయమని.

ఏకైక ఆరాధ్యదైవం సాక్షిగా చెబుతున్నాను... నిస్సందేహంగా మీలో ఒకడు స్వర్గవాసుల కర్మలు చేస్తూ ఉంటాడు. చివరికి అతనికి మరియు దాని(స్వర్గాని)కి మధ్య కేవలం అర్ధ గజము (దూరం) మాత్రమే మిగిలి ఉంటుంది. అంతలో విధివ్రాత అతన్ని మించిపోతుంది. దాంతో అతను నరకవాసుల కర్మలు చేసి నరకములో ప్రవేశిస్తాడు.

(దీనికి భిన్నంగా) మీలో ఒకడు నరకవాసుల కర్మలు చేస్తుంటాడు. చివరికి అతనికి మరియు దాని(నరకాని)కి మధ్య కేవలం అర్ధ గజము (దూరం) మాత్రమే మిగిలి ఉంటుంది. అంతలో విధివ్రాత అతన్ని మించిపోతుంది. దాంతో అతను స్వర్గవాసుల కర్మలు చేసి స్వర్గములో ప్రవేశిస్తాడు".

---

**పుస్తక సూచనలు**

**సహీహ్ బుఖారీ- 6594, సహీహ్ ముస్లిం- 2643.**
తెలుగు రియాజుస్సాలిహీన్ 1 - పేజి 568, హ397.
(సహీహ్ బుఖారీ, సృష్టి ఆరంభ ప్రకరణం. సహీహ్ ముస్లిం, విధివ్రాత ప్రకరణం)

## హదీసు ప్రయోజనాలు

1. స్త్రీ గర్భాలపై దైవదూతలు నియమితులై వుంటారు. దీనికి ఆధారం: '**మళ్ళీ వారి వైపుకు దైవదూతలు పంపబడతారు**'. అంటే గర్భముపై నియమితులైన దైవదూతలు.
2. మనిషి స్థితులు తల్లి గర్భములో లిఖించబడుతాయి, 'ప్రతి వస్తువు నిర్ధారిత సమయం ఆయన వద్ద నిర్దేశించబడి వుంది' అనే వివరణ వుంది.
3. అదృష్టవంతులు మరియు దురదృష్టవంతుల చిట్టా వారి యొక్క అంతిమ స్థితి ప్రకారం వుంటుంది. ఎందుకంటే మనిషి 'ఫిత్‌రత్' సహజత్వం (ఇస్లాం)పై జన్మిస్తాడు.
4. అంతిమ కర్మలే ప్రధానమైనవి. కనుక ఎల్లప్పుడు మనిషి భయభీతితోను మెలగాలి. ప్రవక్త (ﷺ) ఇలా ఉపదేశించారు:

**إِنَّ أَحَدَكُمْ لَيَعْمَلُ بِعَمَلِ أَهْلِ الْجَنَّةِ حَتَّى مَا يَكُونُ بَيْنَهُ وَبَيْنَهَا إِلَّا ذِرَاعٌ فَيَسْبِقُ عَلَيْهِ الْكِتَابُ فَيَعْمَلُ بِعَمَلِ أَهْلِ النَّارِ فَيَدْخُلُهَا. وَإِنَّ أَحَدَكُمْ لَيَعْمَلُ بِعَمَلِ أَهْلِ النَّارِ حَتَّى مَا يَكُونُ بَيْنَهُ وَبَيْنَهَا إِلَّا ذِرَاعٌ فَيَسْبِقُ عَلَيْهِ الْكِتَابُ فَيَعْمَلُ بِعَمَلِ أَهْلِ الْجَنَّةِ فَيَدْخُلُهَا".**

**"నిస్సందేహంగా మీలో ఒకడు స్వర్గవాసుల పనులు చేస్తూ ఉంటాడు. చివరికి అతనికి మరియు దాని(స్వర్గాని)కి మధ్య కేవలం అర్ధ గజము మాత్రమే(దూరం) ఉంటుంది. అంతలో విధివ్రాత అతన్ని మించి పోతుంది. దాంతో అతను నరకవాసుల పనులు చేసి నరకములో ప్రవేశిస్తాడు."**

5. చెడు కర్మలకు ఎల్లప్పుడు దూరంగా వుండాలి. ఎందుకంటే దానిపై మన అంతిమం కాకూడదు.
6. అంతిమ కర్మలు విధిరాతతోను, పూర్వపు కర్మలతోను ముడిపడివుంటాయి. కనుక అంతిమ కర్మలు పూర్వకర్మల వారసత్వం అని చెప్పబడింది.
7. మనిషి పుట్టుక గురించి తన తల్లి గర్భములోగల స్థితుల వివరణ. ఇంకా దాని పట్ల ధార్మిక సూచనలు.

8. ఆత్మ ఊదటం అనేది 120 రోజుల తరువాత జరుగుతుంది. కనుక మనిషి దేహ జీవితం ఆత్మతోనే పూర్ణమవుతుంది.

9. అల్లాహు తఆలా తన సృష్టి పట్ల శ్రద్ధవహిస్తున్నాడు.

10. వినేవాడికి నొక్కి చెప్పటానికి ప్రమాణముతో చెప్పడం. ప్రవక్త (ﷺ) సత్యమూర్తి అని పిలిపించుకున్నప్పటికీ ప్రమాణం చేసి చెప్పటం జరిగింది. దేనికంటే ఇవి అగోచర విషయాలు వాటి పట్ల ఆయనకు తెలియపర్చడం జరిగింది. అందుకనే నొక్కి చెప్పే అవసరము ఏర్పడింది.

11. సత్ప్రవర్తనే స్వర్గములో ప్రవేశించటానికి మూలం.

12. అల్లాహ్ తన దాసుడి భాగ్యములో ప్రసాదించిన ఉపాధిని సరి పెట్టుకోవాలి. అసూయ చెందకూడదు. ఉపాధి అనేది ఎల్లప్పుడు కర్మలతో ముడిపడి ఉంటుంది.

13. **'సహాబాలు'** (అనుచరులు) ప్రవక్త (ﷺ) పట్ల చూపిన గౌరవ మర్యాదలు.

14. పాపాత్ములకు **'తౌబా'** (పశ్చాత్తాపం) చేయమని భయపెట్టడం. లేని పక్షంలో మనిషి అంతిమం గుణ పాఠం అవుతుంది.

## హదీసు ఉల్లేఖులు

**హజ్రత్ అబూ అబ్దుర్రహ్మాన్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజియల్లాహు అన్హు) :**

అబూ అబ్దుర్రహ్మాన్ వీరి 'కున్నియత్'. ఇస్లాం స్వీకరించిన పూర్వపు వ్యక్తుల్లో వీరిని గుర్తించడం జరుగుతుంది. అంతేకాక విద్యావేత్తల సహాబల్లోని వారు. రెండు హిజ్రత్‌ల విశిష్ఠత భాగ్యము కలిగియున్నవారు. ముందు **'హబ్షా'** తరువాత **'మదీన'** వైపుకు హిజ్రత్ చేసారు. ప్రవక్త (ﷺ) తో కలిసి అన్ని యుద్ధాల్లో పాల్గున్నారు. ప్రవక్త (ﷺ) వారు వారిని చాలా గౌరవించేవారు. **'ఉమర్'** (رضي الله عنه) సామ్రాజ్యపు కాలము మరియు **'ఉస్మాన్'** (رضي الله عنه) సామ్రాజ్యపు తొలి దశల్లో **'కూఫా'** ప్రాంతపు **'ఖాజి'**, మరియు **'బైతుల్‌మాల్'** యొక్క కోశాధికారిగా వున్నారు. తరువాత **'మదీన మునవ్వరహ్'** కి తిరిగి వచ్చేసారు. హి.శ 32వ సంవత్సరములో మరణించారు. رحمه الله

(రి.సా. ఉర్దు-1, పేజి: 87)